
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక








ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 35 | శుక్రవారం 6 ఫిబ్రవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-


# భూమి రికార్డులు ట్యాంపరింగ్ చేస్తే జైలే




## భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీ

## 2027 డిసెంబరు నాటికి అందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకం

## తాడేపల్లి వద్ద హెలిపాడ్ కోసం ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారు

## కర్నూలు జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో సీఎం చంద్రబాబు



**(అంకుశం, కర్నూలు, ఫిబ్రవరి 6):**

భూమి రికార్డులు ట్యాంపరింగ్‌కు పాల్పడే వారిని జైలుకు పంపుతామని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని కలుగొట్ల గ్రామంలో మీ భూమి మీహక్కు కింద పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ను భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. 2027 డిసెంబరు నాటికి సర్వే పూర్తి చేసి రాష్ట్రంలో రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన - మిగతా2లో



## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

- ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదు
- మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదు
- నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారు
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే

## మెడికో దీపిక కుటుంబానికి అండగా ఉంటాం

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



**(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 6):**

మెడికో దీపిక కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. మెడికో దీపిక మతి చెందిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి రాయపాటి శైలజ శుక్రవారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను, తోటి విద్యార్థులను - మిగతా2లో

## పోలీసులతో కలిసి వైసీపీ నేతలపై దాడికి కుట్ర

### టీడీపీ నాయకులు చేస్తున్న దాడులపై న్యాయ పోరాటం చేస్తాం

### జోగి రమేష్ కుటుంబ సభ్యుల పరామర్శ సందర్భంగా మాజీ సీఎం జగన్



**(అంకుశం, విజయవాడ, ఫిబ్రవరి 6):**

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో టీడీపీ శ్రేణుల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి జోగి రమేష్ నివాసాన్ని వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, జరిగిన ఘటనపై వివరాలు - మిగతా2లో

## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యోగులందరూ భాగస్వాములవ్వాలి

### పేదరికంలేని సమాజ నిర్మాణానికి సేవలందించాలి

### మంత్రీా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(అంకుశం, అమరావతి, ఫిబ్రవరి 6): స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో ప్రతి ఉద్యోగి భాగస్వామ్యం కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శుక్రవారం జిల్లా, మండల, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులకు, అర్బన్ స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగుల, సీనియర్ సిటిజన్ల సంక్షేమ, స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, స్వర్ణ మండల, స్వర్ణ జిల్లాల ద్వారా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' సాధించడమే లక్ష్యమని అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం మేరకు 'విజన్ 2047'లో భాగంగా 'స్వర్ణాంధ్ర ప్రదేశ్'ను సాధించడమే లక్ష్యమన్నారు. జిల్లా, మండల స్థాయి అర్బన్ లెవల్ స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు అధికారులందరులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వల్ల గతంలో వేర్వేరు క్యాడర్‌లలో - మిగతా2లో



## స్పీకర్‌పై సుప్రీం ఆగ్రహం

**ఢిల్లీ**

తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విషయంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు వారాల్లో నిర్ణయం తీసుకోకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు చేపడతామని హెచ్చరించింది. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసా ద్‌కు సుప్రీంకోర్టు చివరిగా మరో అవకాశం ఇచ్చింది. బీఆర్‌ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నేడు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ -

మిగతా3లో



# ఇద్దరూ బైకు దొంగలు అరెస్ట్. 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.

- పరారీలో ప్రధాన నిందితుడు.
- ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్.

**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 6:** ద్విచక్ర వాహనదారుల కన్ను గప్పి దొంగతనాలు చేసిన ద్విచక్ర వాహనాలను తక్కువ ధరకు అమ్మి, సొమ్ము చేసుకుంటున్న దొంగలను టూటౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా టూటౌన్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ హేమంత్ కుమార్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప విలేకరులతో మాట్లాడుతూ,ద్విచక్ర వాహనాలు తక్కువ ధరకు ఇప్పిస్తామని ఈ దొంగలు దొంగతనం చేసిన వాహనాలను అమ్మేవారిని తెలిపారు. ఇద్దరూ బైక్ దొంగలను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలకు ఏ కంపెనీకి సంబంధించిన ద్విచక్ర వాహనమైన (దొంగతనం చేసిన బైకులు) మరి ఆర్డర్ చేసుకొని తక్కువ ధరకే అమ్మేవారిని తెలిపారు. తొలుత ఈ దొంగలు ఆర్డర్లు తీసుకొని, దొంగ ద్విచక్ర వాహనాలను దర్జాగా విక్రయించే



వారిని తెలిపారు. ధర్మవరం పట్టణముతో పాటు హిందూపురం, అనంతపురం, తాడిమర్రి పోలీస్ స్టేషన్లలో కూడా ఈ దొంగలపై కేసులు ఉన్నాయని తెలిపారు. డి.ఎస్.పి. హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు టూ టౌన్ సిఐ రెడ్డప్ప ప్రత్యేక బృందము తో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. దొంగతనం చేసిన వారిలో ధర్మవరం ఇందిరానగర్ కు చెందిన సాకే మల్లికార్జున, ముదిగుబ్బ మండలానికి చెందిన మద్దినేని నాగరాజు లను గుర్తించి, విచారించగా దొంగతనమును ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. మరో ప్రధాన నిందితుడు అనంతబాబు పరారీలో ఉన్నాడని, త్వరలో అతనిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఈ దొంగలు ఇంకా ఎన్ని వాహనాలను చోరీ చేసినది అన్న విషయాలను మరింత విచారణ చేసి బట్టబయలు చేస్తామని తెలిపారు. వాహనదారులు కూడా వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు పత్రాలు లేకుండా వాహనాలను అమ్మేందుకు ప్రయత్నించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. నెంబర్ ప్లేటు లేని వాహనాలు కొన్న, లేదా విక్రయించిన, ఇరువురి మీద కేసులు నమోదు చేస్తామని వారు తెలిపారు. బైకు దొంగలను అరెస్టు చేయడంలో మంచి ప్రతిభ ఘనపరిచిన టూటౌన్ సిఐ రెడ్డప్పను, ఏఎస్ఐ దోనా సింగ్ ను, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# మీకు ఏది సరైనదనిపిస్తే అదే చేయండి

రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో (మీరు సరైనది అనుకున్నది చేయండి) అంటూ వ్యంగ్యంగా విమర్శించారు. పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం ఉదయం చేపట్టిన నిరసనలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.

శుక్రవారం ఉదయం పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన కొనసాగించారు. భారత్, అమెరికా డీల్‌ను ట్రాప్ డీల్‌గా వర్ణిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆ సమయంలో వారితోపాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొని నినాదాలు చేశారు. అప్పుడే మీడియాతో మాట్లాడుతూ, జో ఉచిత్ సమ్జో వహీ కరో అంటూ విమర్శించారు.

అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీ ప్రసంగం తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందని, ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రధాని ప్రసంగ సమయంలో ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ వాకౌట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, చైనా అంశాలపై తమ ఆందోళనలకు సరైన సమాధానం రాలేదనే కారణంతో సభను బహిష్కరించామని ఖర్గే తెలిపారు. "ప్రధాని ప్రసంగానికి స్పందించాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చెప్పిన అసత్యాలకు సమాధానం ఇవ్వాల్సి వస్తోంది. అబద్ధాలను పదేపదే చెప్పడం ఆయన అలవాటైపోయింది" అని ఖర్గే విమర్శించారు. 97 నిమిషాల ప్రసంగంలో ప్రధాని గత 100 ఏళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల చరిత్ర గురించి మాత్రమే మాట్లాడారని, కానీ ప్రస్తుత సమస్యలపై స్పష్టత ఇవ్వలేదన్నారు. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే రాసిన స్మృతిగ్రంథం (మెమోయర్) అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రభుత్వం సభను తప్పుదోవ పట్టించిందని ఖర్గే ఆరోపించారు.

**ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడింది?**

"ఆ పుస్తకం ఇప్పటికే ప్రచురితమై మా చేతుల్లో ఉంది.




అయితే అది ప్రచురించలేదని రక్షణ మంత్రి పార్లమెంట్‌లో ఎలా చెబుతారు? ఇది మీ కళ్ల ముందే ఉన్న విషయం" అంటూ ప్రశ్నించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అదే విషయాన్ని పునరావృతం చేశారని, చివరికి రాహుల్ గాంధీ సభలో పుస్తకాన్ని చూపించిన తర్వాత నిజం బయటపడిందన్నారు. అలాగే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చైనా అంశాన్ని లేవనెత్తినప్పుడు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందిపడిందని ఖర్గే ప్రశ్నించారు.

"నిజం వినండి, సమాధానం ఇవ్వండి. లేదంటే ఖండించండి" అని వ్యాఖ్యానించారు. ప్రధాని ప్రసంగంలో విషయపరమైన సమాధానాలు లేకపోవడంతోనే ప్రతిపక్షం వాకౌట్ చేసినట్లు చెప్పారు. "మేం లేవనెత్తిన సమస్యలకు ఆయన దగ్గర సమాధానం లేదు. తర్వాత మాపై విమర్శలు చేయడమే చేశారు" అని విమర్శించారు. సిక్కు సమాజాన్ని అవమానించామన్న ఆరోపణలను కూడా ఖర్గే ఖండించారు. "సిక్కు సమాజాన్ని మేం గౌరవిస్తాం. డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి రెండుసార్లు ప్రధానిగా సేవలందించారు" అని గుర్తుచేశారు. గత 10 ఏళ్లుగా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడమే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని ఖర్గే ఆరోపించారు.

**ప్రధాని ప్రసంగం అంతా అసత్యాలతోనే!**

అదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభలో ప్రతిపక్షం లేవనెత్తిన కీలక అంశాలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదని ఆరోపించారు. "ప్రధాని ప్రసంగం అసత్యాలతో, అసహనంతో నిండి ఉంది. 97 నిమిషాల ప్రసంగం నిరాశాజనకం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్జాతీయ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందని రమశ్ ఆరోపించారు. భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని చేసిన వ్యాఖ్యలపై ప్రధాని స్పందించలేదని ప్రశ్నించారు. అలాగే చైనా అంశంలో కూడా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు.

# విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో చుక్కెదురు

ప్రముఖ సినీ నటుడు, 'తమిళగ వెట్రి కజగం' పార్టీ అధినేత దళపతి విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయపు పన్ను శాఖ తనకు విధించిన రూ.1.50 కోట్ల భారీ జరిమానాను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఉత్తర్వులు చట్టబద్ధంగానే ఉన్నాయని, నిర్ణీత గడువులోపే ఆ నోటీసులు జారీ అయ్యాయని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పింది. దీంతో విజయ్ ఇప్పుడు ఆ జరిమానా చెల్లించడం లేదా పై కోర్టులకు వెళ్లడం అనివార్యమైంది. ఈ కేసు మూలాలు 2015 నాటివి. 2015 సెప్టెంబర్‌లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విజయ్ నివాసంలో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయ్ నటించిన 'పులి' సినిమాకు సంబంధించి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందారని, కానీ ఆ మొత్తాన్ని తన ఆదాయపు పన్ను రిటర్నుల్లో చూపించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి గానూ ఈ ఆదాయాన్ని దాచిపెట్టారన్నది ప్రధాన అభియోగం.

**రూ.1.50 కోట్ల పెనాల్టీ**

సోదాల్లో లభించిన ఆధారాల మేరకు ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించింది. లెక్కల్లో చూపని ఆ రూ.15 కోట్ల ఆదాయానికి సంబంధించి, 2022 జూన్ 30న ఒక ఉత్తర్వు



జారీ చేసింది. దీని ప్రకారం విజయ్ రూ.1.50 కోట్ల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ విజయ్ 2022లోనే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి బెంచ్, 2022 ఆగస్టు 16న పెనాల్టీ చెల్లింపుపై మధ్యంతర స్టే విధించింది.

**వాదనలు ఏంటి?**

విజయ్, ఐటీ శాఖ తరఫున హోరాహోరీ వాదనలు జరిగాయి. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ కాలం చెల్లింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 275 ప్రకారం, 2019 జూన్ 30 లోపే ఈ ఉత్తర్వులు ఇవ్వాలి. కానీ మూడేళ్లు ఆలస్యంగా ఇచ్చారు కాబట్టి దీన్ని రద్దు చేయాలి" అని విజయ్ తరఫున వాదనలు వినిపించారు. చట్టంలోని సెక్షన్ 263 ప్రకారం, షోకాజ్ నోటీసు జారీ చేయడం, పెనాల్టీ విధించడం అన్నీ నిబంధనల ప్రకారమే, నిర్ణీత గడువులోపే జరిగాయి. ఇందులో ఎలాంటి ఉల్లంఘన లేదు" అని ఐటీ శాఖ వాదనలు వినిపించింది.

**న్యాయమూర్తి తీర్పు ఇదే**

ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సెంథిల్‌కుమార్ రామమూర్తి గత నెలలో (జనవరి 23న) తీర్పును రిజర్వ్ చేశారు. తాజాగా శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. "ఐటీ శాఖ జారీ చేసిన పెనాల్టీ ఆర్డర్ గడువులోపే ఉంది. ప్రక్రియలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. కాబట్టి ఈ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం" అని న్యాయమూర్తి ప్రకటించారు.

**విజయ్‌కు ఉన్న ఆప్షన్ ఏంటి?**

పిటిషన్‌ను కొట్టివేసినప్పటికీ, కోర్టు విజయ్‌కు ఒక వెసులుబాటు కల్పించింది. ఐటీ శాఖ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లేదా సంబంధిత అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించడానికి విజయ్‌కు స్వేచ్ఛ ఉందని తెలిపింది. పరిమితి చట్టం కాకుండా ఇతర అంశాలపై అక్కడ పోరాడవచ్చని సూచించింది. రికార్డుల ప్రకారం, విజయ్ 2016-17 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.35.42 కోట్ల ఆదాయాన్ని డిక్లేర్ చేశారు. అయితే సోదాల్లో బయటపడ్డ ఆ రూ.15 కోట్ల అదనపు ఆదాయం లెక్కల్లో లేకపోవడమే ఇప్పుడు ఈ జరిమానాకు దారితీసింది.

## మా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము ప్రధానికి లేదు

ప్రధాని నరేంద్రమోదీపై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. గురువారం రాజ్యసభలో ప్రధాని చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌ను నడపడం లేదని విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఖర్గే.. నరేంద్రమోదీ అబద్ధాలు మళ్లీమళ్లీ చెప్పడమే తన పనిగా పెట్టుకున్నారని ఖర్గే ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు ప్రధాని గురువారం సమాధానమిచ్చారు. అయితే ప్రధాని 97 నిమిషాల సమాధానంలో ఒక్కటైనా ముఖ్యమైన విషయంగానీ, తప్పనిసరి విషయంగానీ లేదని అన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్కదానికి కూడా ప్రధాని

## గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టులు, ఒక కమాండో మృతి

మహారాష్ట్ర లోని గడ్చిరోలిలో మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. నిన్న (గురువారం) ఉదయం నుంచి భద్రతాబలగాలు, మావోయిస్టుల (మ్రిశీఐరం) మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఒక కమాండో కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భమ్రాగడ్ తాలూకాలో గురువారం నుంచి ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇందులో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తోపాటు పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులతో జరిగిన ఎదురుకాల్పుల్లో సీ-60 కమాండో దీపక్ చిన్న మాధవి (38) తీవ్రంగా గాయపడటంతో అతడిని హెలికాప్టర్‌లో

## భూమి రికార్డులు ట్యాంపరింగ్ చేస్తే జైలే

-మొదటిపేజీ తరువాయి

పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భవిష్యత్ లో ఎవరూ ట్యాంపరింగ్ చేయకుండా, ఒక్క పైసా అవినీతికి తావు లేకుండా రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో పశ్చిమ తాలూకాకు నీరు అందిస్తే రాష్ట్ర మంతటా నీరు ఇచ్చినట్టే. వారసత్వంగా వచ్చిన ఆస్తిపై వేరే వారి ఫోటోలు వేయడమేంటని గత ఎన్నికల్లో నేను ప్రశ్నించాను. గత పాలకులు తప్పుడు విధానాలతో ప్రజలను బానిసలు చేయాలని కుట్ర చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తెచ్చారు. ప్రజల జుట్టు వాళ్ల చేతుల్లో పెట్టుకుని ఆడించాలని చూశారు. ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు పులివెందుల నుంచి మనుషులను తెచ్చుకున్నారు. రీ సర్వే పేరుతో రూ.700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. పట్టాదారు పాసు పుస్తకాలపై ఫోటోలు వేసుకోవడం శాడిజం కాదా? లక్షల ఎకరాల ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములుగా మార్చేశారు. రికార్డులు తారుమారు చేశారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలీప్యాడ్ కోసం..70 ఏళ్లుగా పక్కా డాక్యుమెంట్లు ఉన్న భూమిని ఒక వ్యక్తి దగ్గర బలవంతంగా తీసుకుని ప్రభుత్వ భూమిగా మార్చేశారు. ఇదేమని అడిగితే 22 ఏలో పెట్టి వివాదం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల వద్ద నుంచి వస్తున్న ఫిర్యాదుల్లో 80 శాతం పైగా అర్జీలు రెవెన్యూ పరమైనవే వస్తున్నాయి. రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించి ఏమీ తెలీనట్టు గత ఐదేళ్లు బ్రహ్మాండంగా పాలన చేసినట్టు మాట్లాడుతున్నారు. మీరు సమర్థవంతంగా పని చేస్తే ఇన్ని సమస్యలు ఎలా వచ్చాయి? నేను నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాను. నా జీవితంలో ఇలాంటి భూ సమస్యలు ఎప్పుడూ చూడలేదని' సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున రాష్ట్రంలో మొత్తం 279 గ్రామాల్లో ముందుగా పంపిణీ చేపట్టాం. ప్రస్తుతం 1,16,870 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ సిద్ధంగా ఉన్నాయి. వీటిలో 91,038 డ్రాఫ్ట్ పాస్ బుక్స్ కూడా పూర్తయ్యింది. కర్నూలు జిల్లాలోని 13 గ్రామాల్లో 8,347 మందికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కలుగట్ల గ్రామంలో 1,178 కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేసుకుంటున్నాం. ఇప్పటివరకూ 37 లక్షల 40 వేల పట్టా దారు పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయి. ఇందులో 19 లక్షలు లక్షలు ఇప్పటికే పంపిణీ చేయగా..18 లక్షల 40 వేలు ఏప్రిల్ లోగా పంపిణీ చేస్తాం. ఇది కాకుండా 9,500 గ్రామాల్లో సర్వే చేయాలి. అవి చేస్తే 60 లక్షల మందికి కొత్తగా పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం వస్తుంది. 2027 డిసెంబర్ నాటికి ప్రతి ఒక్కరికీ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. జాయింట్ ఎల్పీఎంల విషయంలో వివాదాలు పరిష్కరించుకోవాలని' ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యోగులందరూ భాగస్వాములవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఉన్న అధికారులందరికీ నేడు ఇప్పుడు పదోన్నతులు లభించాయని ఆయన పేర్కొన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది ప్రతి పౌరునికి సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. స్వర్ణ వార్డు/స్వర్ణ గ్రామ సచివాలయ శాఖ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో 'గ్రామ వార్డు సచివాలయ శాఖ'గా ఉన్న పేరును నేడు 'స్వర్ణ గ్రామం/స్వర్ణ వార్డు' శాఖగా మార్చామన్నారు. సచివాలయాల పర్యవేక్షణ కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక అధికారులతో కూడిన మూడంచెల వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏడీసీ సీబీ అండ్ హెచ్ఆర్ జీవీ సూర్యనారాయణ, ఏడీసీ డీఎస్ ఎస్. గౌతమి, చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ సీహెచ్. చిన్నారావు, ప్రణాళిక శాఖ అధికారి అనంత శంకర్, తదితర అధికారులు ఓరియెంటేషన్ పై ఉద్యోగులకు, అధికారులకు అవగాహన కల్పించారు.

## మెడికో దీపిక కుటుంబానికి అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మీడియా ప్రతినిధులతో చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మెడికో దీపిక మతి చెందడం చాలా దురదృష్టకరమని, ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులకు మహిళా కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. బాధితురాలు గత మూడేళ్లుగా ఇక్కడే చదువుతోందని, ఆమె ప్రవర్తనలో ఏవైనా మార్పులు వచ్చాయా లేదా ఏదైనా ఒత్తిడి ఉందా అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర డాక్టర్లతో చైర్‌పర్సన్ వ్యక్తిగతంగా మాట్లాడారు. దీపిక చాలా ప్రతిభావంతురాలని, ఆమె ప్రవర్తనలో ఎలాంటి అసాధారణ మార్పులు లేవని విద్యార్థులు తెలిపారన్నారు. మతదేహంపై ఉన్న 'పంక్చర్ మార్క్స్' (సూది గుర్తులు) దేనివల్ల వచ్చాయనేది తేలాల్సి ఉందని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. నమూనాలను బయాప్సీ, ఎఫ్ఎస్ఎల్ పరీక్షల కోసం పంపామని, ఈ నివేదికలు రావడానికి రెండు నుండి మూడు వారాల సమయం పడుతుందని అధికారులు వివరించారన్నారు. ఆహారం వల్ల విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలను ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ డాక్టర్ ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతుల నివారణకు వాడే 'ఆండన్సెట్రాన్' ఇంజెక్షన్ తీసుకున్నట్లు తెలుస్తోందని వివరించారు. కేసు దర్యాప్తులో భాగంగా కాల్ డేటా రికార్డ్స్ పోస్ట్‌మార్టం నివేదికల కోసం వేచి చూస్తున్నట్లు ఆమె తెలిపారు. ఫోరెన్సిక్ రిపోర్టులు వచ్చిన తర్వాతే ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలా అనేది స్పష్టమవుతుందన్నారు. బాధితురాలి కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.

## పోలీసులతో కలిసి వైసీపీ నేతలపై దాడికి కుట్ర

-మొదటిపేజీ తరువాయి

తెలుసుకున్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు నాగరిక సమాజాన్ని సిగ్గుపడేలా చేస్తున్నాయి. గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటికి వెళ్లి చూసినప్పుడు నాగరిక ప్రపంచం తలవంచుకునే పరిస్థితి కనిపించింది. ఐదు కార్లను ధ్వంసం చేశారు. ఇంట్లోకి చొరబడి అద్దాలు పగలగొట్టారు.



ఇంట్లో ఉన్న మహిళలను దుర్భాషలాడారు. ఆఫీసును తగలబెట్టారు. ఇవన్నీ పోలీసుల సమక్షంలోనే జరిగాయి. సాయంత్రం ప్రారంభమైన దాడి అర్ధరాత్రి వరకు కొనసాగింది" అని వైఎస్ జగన్ తెలిపారు. అదే పరంపరలో జోగి రమేష్ ఇంటిపై కూడా దాడి జరిగింది. యాసిడ్ బాటిళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేశారు. యాసిడ్ పడిన ప్రాంతాల్లో గోడలు, తలుపులు కాలిపోయాయి. స్విచ్ బోర్డులపై పడితే పెద్ద ప్రమాదం జరిగేది. ఇంట్లో 80 ఏళ్ల వద్ధుడు ఉన్నాడు. ఇది హత్యాయత్నం కాదా?" అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు పోలీసులతో కలిసి దాడులకు కుట్ర పన్నారు. డీసీపీ, సీఐలతో కలిసి టీడీపీ నాయకులు సమావేశాలు నిర్వహించిన ఫోటోలు, వీడియోలు ఉన్నాయి. పోలీసుల సమక్షంలోనే పెట్రోల్ బాంబులు విసిరి దాడులు చేశారు" అని ఆరోపించారు. ఈ దాడులపై ఎన్‌హెచ్ఆర్‌సీ నుంచి సుప్రీం కోర్టు వరకు వెళ్తాం. రాష్ట్రంలో జరుగుతున్న జంగిల్ రాజ్‌ను దేశానికి తెలియజేస్తాం. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడీ దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం" అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# 5వేల వాట్స్ తో మెగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు

- స్థానికంగా 4500 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఆమడ గూరు మండలంలో పర్యటించిన పుట్టపర్తి ఎమ్మెల్యే,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు.

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఫిబ్రవరి 6:** పుట్టపర్తి నియోజకవర్గంలో 5వేల మెగావాట్స్ సోలార్ ఉత్పత్తి చేయడానికి ఎంతో అనుకూల ప్రాంతమైన పుట్టపర్తి నియోజవర్గంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు చర్యలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఆ దిశగా ఆ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం నియోజకవర్గంలోని అమడగూరు మండలంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటించి స్థానిక తహాశీల్దార్లు ,ప్రజా ప్రతినిధులు,స్థానిక రైతులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయంపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అమడ గూరు అభివృద్ధికి కూడా నోచుకోలేదన్నారు. ఇలాంటి సమయంలో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్ళడంతో ప్రభుత్వం స్పందించి పుట్టపర్తి నియోజకవర్గానికి ఈ అవకాశం ఇచ్చిందుకు నియోజవర్గ ప్రజల తరపున సీఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ కు ఎంఎల్ఏ పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ కు ఈ ప్రాంతం ఎంతో అనుకూలమన్నారు. ముందుగా ఆమడ గూరు మండలంలో 25వేల ఎకరాల్లో సుమారు 5వేల మెగా వాట్స్ సోలార్ ఉత్పత్తి చేయడానికి కంపెనీ రైతులతో ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏడాదికి ఒకొక్క రైతుకు ఎకరాకు రూ.30వేలు చొప్పున సోలార్ పవర్ ఉత్పత్తికి కంపెనీ చెల్లిస్తున్నారని ,రెండేళ్ల తర్వాత 5%చొప్పున పెంచుతూ 30 ఏళ్ల పాటు వీటికి కాలపరిమితి ఒప్పందం కుదుర్చుకోనీ రైతుల అంగీకారం తో ముందుకు పోయే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా ఓడి చెరువు, నల్లమాడ మండలాల్లో కూడా మరో 70వేల ఎకరాల్లో సోలార్ ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ప్రతిపాదనలతో ముందుకు వచ్చిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నిర్ణయం జరగకుండా 30 వేల చొప్పున ఏడాదికి చెల్లించే విధంగా కంపెనీ అంగీకారం తెలిపిందని తెలిపారు. ఈ మూడు మండలాల్లో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు అయితే సుమారు 4500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా మరో రెండు వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రైతులు ఉదారంగా ముందుకొచ్చి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి ఇందులో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సైన్సు సిటీ పేరుతో ఏపీ ఐ ఐ సి ద్వారా వేలాది ఎకరాల భూములు సేకరించి పరిశ్రమ రాకపోవడంతో ఆ భూములు





నిరుపయోగంగా మారాయని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో ఆమడ గూరు మండల కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల నిర్వహణలో ఆదర్శపనితీరు కనపర్చిన

# పోలీస్ శాఖను అభినందించిన కలెక్టర్ మహేష్ కుమార్

- ప్రభుత్వ లక్ష్యాల సాధనకోసం పోలీసుశాఖే ముందంజలో

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 06:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత జనవరి మాసంలో నిర్వహించిన డ్రాగన్ పడవల పోటీలు, జగ్గన్నతోట ప్రభల ఉత్సవం, అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మనస్ఫూర్తిగా అభినందించారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నెల 15న జిల్లావ్యాప్తంగా ఆరు ప్రాంతాల్లో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే జనవరి మాసంలో నిర్వహించిన ఉత్సవాల సమయంలో ఎదురైన సమస్యలు, సవాళ్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉత్సవాన్ని భక్తుల మనోభావాలకు అనుగుణంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.



ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. డీఎస్పీలకు ప్రత్యేక అభినందనలు ఉత్సవాల నిర్వహణలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేసిన కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్, అమలాపురం డీఎస్పీ టీఆర్ఎస్‌కే ప్రసాద్‌ల పనితీరును జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఫీల్డ్ స్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ లాండెడ్ ప్రాబ్లమ్స్ రాకుండా సమర్థవంతంగా వ్యవహరించినందువల్లే ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా సాగాయని



పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా మత, కుల పరమైన విద్వేషాలకు తావు లేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఫ్లెక్సీలపై రాజకీయ నాయకుల ఫోటోలు ముద్రించడం, ప్రదర్శించడం వల్ల ఉత్పన్నమయ్యే వివాదాలను పూర్తిగా నివారించాలని, ప్రభుత్వ ప్రోటోకాల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఆర్వో కే. మాధవి, ఆర్డీవోలు పి. శ్రీకర్, దేవరకొండ అఖిల, జిల్లా అగ్నిమాపక&విపత్తుల స్పందన అధికారి పార్థసారథితో పాటు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాయలసీమపై మాట్లాడే హక్కు వైసిపి కి లేదు

- వైసీపీ నేతలపై ఎమ్మెల్యే పరిటాల సునీత
- కుంటిమద్ది చెరువును పరిశీలించి గంగపూజ చేసిన ఎమ్మెల్యే
- మేము ఏం చేశామన్నదానికి ప్రత్యక్ష సాక్ష్యమే ఈ నీరు
- సీఎం చంద్రబాబు చొరవతోనే మళ్లీ సీమ ప్రాజెక్టులకు మహర్దశ

**అంకుశం న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 6:** రాయలసీమ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని రాయలసీమకు ద్రోహం చేసిన నేతలే నేడురాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నాయకులకు లేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలంలోని కుంటిమద్ది చెరువును ఆమె పరిశీలించి గంగపూజ నిర్వహించారు. చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న పంటల వివరాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించడం లేదా అని నిలదీశారు. కరవుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ఈ రోజు 40టీఎంసీల మేర నీరు వస్తోందంటే.. అది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు వలనేనన్నారు. గత ఐదేళ్లలో సీమకు



నీరందించే ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశారో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు గత ఐదేళ్లలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 804కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతో పాటు 30శాతం కాలువ త్రవ్వకం పనులు కూడా జరిగాయన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం కనీసం సెంటు భూమి సేకరించలేదు, తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. పైగా పుట్ట కనుమ, సోమవాండ్లపల్లి రిజర్వాయర్ల స్థానంలో పుట్టకనుమ రద్దుచేసి కొత్తగా దేవరకొండ, ముట్టాల, గొరిదిండ్ల రిజర్వాయర్లు తెస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. కానీ రిజర్వాయర్లు కాదు కదా.. కనీసం సెంటు భూమి కూడా సేకరించలేదన్నారు. వైసీపీ ఆ రోజే చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే.. నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యేదన్నారు. మాకు



చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా ఈ పనులు మళ్లీ పునః ప్రారంభించామన్నారు. అసలు వైసీపీ నాయకులు మాట్లాడేందుకు ఏమీ లేక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తలకెత్తుకున్నారన్నారు. అనుమతులు లేకుండానే మట్టి పనులు చేసి రూ.900 కోట్లు కొల్లగొట్టారని విమర్శలు చేశారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టును అనుమతులు లేని కారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వ 19 నెలలపాలనలో రూ.8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. అంతేకాకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని రిజర్వాయర్లలో నీరు ఉండేలా చేశారన్నారు. ప్రస్తుతం వైసీపీ నేతలు తమ ఉనికి కోసమే ఛలో పోతిరెడ్డిపాడు లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రాజెక్టుల విషయంలో వైసీపీ నాయకులతో చెప్పించుకునే స్థితిలో ఈ ప్రభుత్వం లేదని.. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం అన్ని ప్రాజెక్టులను మళ్లీ పట్టాలెక్కించిందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## దళితుల భూ సమస్యలు పరిష్కరించండి

- కళ్యాణ్ దుర్గం ఆర్డీఓ ను కోరిన సాకే హరి




**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం ఫిబ్రవరి 6:** అనంతపురం జిల్లాలోని కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలోదళితుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.శుక్రవారం కళ్యాణ దుర్గం ఆర్డీఓ వసంత బాబును దళిత భూ బాధితులతో కలసి సమస్యలు పరిష్కరించాలని సాకేహరి వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మల్లిపల్లి,రాంపురం,చిన్నంపల్లి,మల్లాపురం,వెంకటాం పల్లి, కూరాకుల పల్లి గ్రామాల దళితుల భూ సమస్యలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోక పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బాధితులు తహసీల్దార్,ఆర్డిఓ,జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.అధికారులు మాత్రం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఏళ్ల తరబడి కాలయాపనతో కబ్జాదారులు దర్జాగా భూములు ఆక్రమించుకుంటూ బాధితులు భయపెట్టడం జరుగుతోందన్నారు.సాగులో ఉంటే ఆన్ లైన్ తొలగిస్తారు. రికార్డుల్లో ఉంటే సాగులోకి రానికుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా దళిత భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి మార్గం చూపాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ తాలూకా ఇన్చార్జ్ చెలిమప్ప.కంబదూరు,కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్. మల్లీపల్లి మధు.నాయకులు ఎనుముల మల్లేష్.మాధవ.రామ్ మోహన్.నాగభూషణ .భూ బాధితులు గౌరమ్మ, మల్లికార్జున.వన్నూర్ స్వామి.చెన్నప్ప. వెంకటేష్. అంజినమ్మ.లక్ష్మీదేవి.సులోచన తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సైక్లథాన్

- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**అంకుశం న్యూస్ విజయనగరం ఫిబ్రవరి 6:** దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించుటే ధ్యేయంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సి.ఐ.ఎస్.ఎఫ్) రెండు బృందాలుగా ఏర్పడి దేశంలోని







తీరప్రాంతం వెంబడి సైక్లథాన్ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఫిబ్రవరి 6న తెలిపారు. వీటిలో ఒక బృందం నేడు జిల్లాలోని తీర ప్రాంతంలో ప్రవేసించడంతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - దేశ భద్రతా బలగాలైన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (CISF) ఆధ్వర్యంలో 'వందేమాతరం కోస్టల్ సైక్లథాన్-2026' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే సైక్లథాన్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికార్లు రెండు బృందాలుగా ఏర్పడి జనవరి 28న పశ్చిమ బెంగాల్, గుజరాత్ లో బయలుదేరాయన్నారు. ఈ రెండు బృందాలు ఫిబ్రవరి 22న కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ చేరుకోవడంతో సైక్లథాన్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. పశ్చిమ బెంగాల్ నుండి బయలుదేరిన సైక్లథాన్ బృందం నేడు భోగాపురం చేరుకోవడంతో వారికి ఘనంగా స్వాగతం పలకడం, ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన సిఐఎస్ఎఫ్ బృందంతో భాగస్వాములం కావడం మనందరి బాధ్యత అన్నారు. తీరప్రాంతం గుండా శత్రువులు మన దేశంలోకి ప్రవేసించే అవకాశం ఉన్న కారణంగా దేశ భద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా కేంద్ర బలగాలకు మెరైన్ మరియు స్థానిక పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఈ దేశ పౌరులుగా అందరిపైనా ఉందన్నారు. తీర ప్రాంతంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించినా, అనుమానస్పదంగా ఏమైనా వాహనాలు, పడవలు కనిపించినా వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. ఇటువంటి సమాచాన్ని అందించడంలో మనం నిర్లక్ష్యం వహిస్తే దేశ భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కావున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వస్తువులు, వాహనాలు, పడవలు గురించిన సమాచారాన్ని అందించాలని ప్రజలకు, యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. అనంతరం సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జిల్లా ఎస్పీ గారికి మెమెంటో అందజేశారు.

వందేమాతరం, భారతమాతకు జై, జై భారత్ అన్న నినాదాలతో తీర ప్రాంతమంతా దేశభక్తితో నిండిపోయింది. అనంతరం జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని భోగాపురంలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సైక్లథాన్ లో పాల్గొన్న సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికారులను స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, అభినందించి, శుభాకాంక్షలు తెలిపి, భారత దేశ పతాకాలను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.కే.మహాపాత్ర, ఎస్ఐలు పి.పాపారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదనారాయణ స్వామివారి ఆలయ విమాన, అష్టబంధన మహాసంప్రోక్షణ కరపత్రికలు

### - ఆవిష్కరించిన టీటీడీ ఈవో



**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 6:** నాగలాపురం శ్రీ వేదవల్లీ సమేత వేదనారాయణస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 22వ తేదీ వరకు విమాన జీర్ణోద్ధరణ అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాల కరపత్రికను టిటిడి నూతన ఈవో శ్రీ ఎం.రవిచంద్ర ఆవిష్కరించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్ లో శుక్రవారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఫిబ్రవరి 17 నుండి 22వ తేదీ వరకు జరగనున్న రాజగోపుర, అష్ట బంధన మహా సంప్రోక్షణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 17న సాయంత్రం 5.30 గంటలకు ఆచార్య ఋత్విక్ వరణం, పుణ్యాహం మృత్సంగ్రహణం, అంకురార్పణం జరుగునుంది. ఫిబ్రవరి 18న ఉదయం అష్ట బంధన సమర్పణ, సాయంత్రం పుణ్యాహం, పంచాగ్ని ప్రతిష్ఠ, కుంభ వాహనం, ఆరాధన, హోమం, పూర్ణాహుతి, ఫిబ్రవరి 19న పంచ గవ్యాధివాసం, నవ కలశ స్నపనం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 20న ఉదయం క్షీరాబ్ధివాసం, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఫిబ్రవరి 21న ఉదయం జలాధివాసం, సాయంత్రం మహా శాంతి తిరుమంజనం జరగనుంది. ఫిబ్రవరి 22న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విమాన రాజగోపుర సంప్రోక్షణం, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు గర్భాలయ మూలవర్ల మహా సంప్రోక్షణ నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా. ఏ.శరత్, డిప్యూటీ ఈవో సి. గోవిందరాజన్, ఆలయ సూపరింటెండెంట్ ధర్మయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 07వ తేదీన శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 138వ జయంతి

**అంకుశం న్యూస్ తిరుపతి ఫిబ్రవరి 6:** శ్రీమాన్ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి 138వ జయంతి కార్యక్రమంలో ఫిబ్రవరి 07వ తేదీన తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10.30 గం.లకు సాహితీ సదస్సు జరుగనుంది. ఈ సందర్భంగా పలువురు వక్తలు విచ్చేసి ఉపన్యసించనున్నారు. ఉదయం 9 గం.లకు శ్వేత భవనం వద్ద, ఉదయం 9.30 గం.లకు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య డిగ్రీ మరియు పిజి కళాశాలలోని శ్రీమాన్ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి విగ్రహాలకు పుష్పంజలి ఘటిస్తారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ లను మంజూరు చేస్తాం..

- అనంతపురం జిల్లాలో 551 అక్రిడిటేషన్ లు మంజూరు
- : కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్




**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 06 :**జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులు మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని, నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుఫ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, కే.మల్లికార్జునరావు, వి.రామకృష్ణుడు, బి.సురేష్ బాబు, జి.చంద్రశేఖర్, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్వీఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ కార్యాలయం డిఎంఈఓ, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, హౌసింగ్ శాఖ మేనేజర్, ఏపీఎస్ఆర్టీసీ పీవో, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి





- జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2025 ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్
- క్రీడలు, ఆటలు ద్వారా ఫిజికల్ ఫిట్ నెస్
- జిల్లా ఎస్పీ జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఫిబ్రవరి 6:** అనంతపురం జిల్లాలో నిత్యం పని ఒత్తిడిలో ఉన్న పోలీసులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆరోగ్యాన్ని కలుగజేస్తాయనినిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు ఎంతో మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని... నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2025 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా... స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత అనంతరం ఎస్పీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే... గౌరవ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడుతుంది. సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం. ఈ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వల్ల ఇవి మెరుగుపడుతాయి. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ...800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్వినీ మణిదీప్ ,ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి(ఏ.ఆర్ ), సూర్యనారాయణరెడ్డి (డిటిసి), సి.ఐ లు ధరణికిశోర్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్ , వెంకటేష్ నాయక్ , నీలకంఠ, జయపాల్ రెడ్డి, శివగంగాధర్ రెడ్డి, దేవానంద్ , రాగిరి రామయ్య, వలీబాష, కరుణాకర్ ,ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, ఎస్సైలు రుష్యేంద్రబాబు, గౌస్ ,ఆర్ ఎస్ ఐ లు జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్ , రమేష్ నాయక్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**అంకుశం న్యూస్ ధర్మవరం ఫిబ్రవరి 6 :**శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లోనిముదిగుబ్బ మండలంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ గారు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మౌలిక సదుపాయాలు, తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల హాజరు, బోధనా విధానాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు, భవిష్యత్ లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో చర్చించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల గాజ పరీక్షా ప్రణాళికను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి రోజు సిలబస్ పూర్తయ్యేలా స్పష్టమైన టైమ్ టేబుల్ రూపొందించి, డైలీ రివిజన్, వీక్లీ టెస్టులు నిర్వహించాలని సూచించారు. బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు తరగతులు నిర్వహించాలని, వందశాతం ఫలితాల సాధన లక్ష్యంగా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం లో వృద్దులకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 06:** శ్రీ చెన్నశిశెట్టి సుబ్బా రావు జ్ఞాపకార్థం వారి కుమార్తెలు కర్రీ సుబ్బలక్ష్మి, కేదారేశ్వరి, వారి కుమారుడు మణికంఠ సహకారంతో రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ తెతలి రామి రెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమం లో ఉన్న వృద్దలకు దుప్పటలు, ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేతలి నారాయణ రెడ్డి , డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చింతా ప్రకాష్,మామిడిశెట్టి శ్రీను



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 06:** మార్కండేయపురం లో ఒక పేద కుటుంబానికి చెందిన మహిళా అనారోగ్యం తో బాధపడుచున్నది ఆమె భర్తకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చింతా ప్రకాష్ రెడ్డి, టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాక కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ధర్మాసుల సతీష్, దుబావేణు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 లక్షలతో ప్రాంగణ గోడ శంకుస్థాపన

- ముదిగుబ్బ బాలికోన్నత పాఠశాల అభివృద్ధికి 8 లక్షల ఎంపీపీ నిధులు
- విద్యార్థులతో ముచ్చటించి టెన్త్ పరీక్షలకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**అంకుశం న్యూస్ , ఫిబ్రవరి 06 ధర్మవరం:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం లోని, ముదిగుబ్బ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు ఎంపీపీ నిధులతో రూ.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రాంగణ గోడ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య & ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ గారు, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూడ బాలికల విద్యకు భద్రత, రక్షణ అత్యంత అవసరమని, అందుకే ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. బాలికోన్నత పాఠశాలకు ప్రాంగణ గోడ నిర్మాణం పూర్తయితే విద్యార్థినులకు మరింత భద్రత కలగడంతో పాటు పాఠశాల వాతావరణం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం మంత్రి గారు పాఠశాల విద్యార్థినులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై, తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ఎంపీడీవో శకుంతల, ఎంఈఓ లు వెంకటాచలం, రామణప్ప, పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఇన్చార్జి హెచ్ఎం లలితా దేవి, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమాజానికి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన ఆకుల శ్రీనివాస కుమార్




**అంకుశం ప్రతినిధి విజయవాడ,ఫిబ్రవరి 6:** సమాజానికి లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆకుల శ్రీనివాస కుమార్ ప్రశంసించారు. శుక్రవారం కృష్ణలంకలోని అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ హై స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆర్ డి సి చైర్ పర్సన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 80 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని, వారిలో 8,000 మందికి కళ్ళజోళ్లను అందించడం గొప్ప విషయమని ప్రశంసించారు. అలాగే నేడు ఈ పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లను అందించడం మంచి విషయమని అన్నారు. ఈ సందర్భంగా యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజానికి లయన్స్ క్లబ్ విశిష్ట సేవలను అందజేస్తుందని వివరించారు. అందరికీ నేత్ర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ క్యాబినెట్ సెక్రటరీ పూనూరు దివ్య, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ వాణి రుత్తల, శ్రీలక్ష్మి , లియో చైర్ పర్సన్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి కార్యాలయంలో జనతా వారధి మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమశీలో ప్రజల నుండి పిర్యాదులు స్వీకరిస్తున్న నల్లమిల్లి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఫిబ్రవరి 06:** ఈకార్యక్రమంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కార్యాలయాలలో జనతా వారధి మీ సమస్య - మా బాధ్యత కార్యక్రమశీ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం రాజమహేంద్రవరంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి కార్యాలయంలో కార్యక్రమశీ నిర్వహించడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత వారం ఎమ్మెల్సీ సోము వీర్రాజు నిర్వహించడం జరిగింది.ఎక్కువగా కొత్త పెన్షన్స్ గురించి,గత ప్రభుత్వం లో చేపట్టిన రీసర్వే వలన కలిగిన ఇబ్బందులపై పిర్యాదులు రావడం జరిగింది.ప్రజల అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

ఈ కార్యక్రమంలో జనతా వారధి మీ సమస్య - మా బాధ్యత జిల్లా కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలలోభక్తుల సేవే మహద్భాగ్యం

- టీటీడీ నూతన ఈవో ముద్దాడ రవిచంద్ర




**అంకుశం న్యూస్ తిరుమల ఫిబ్రవరి 6:** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామనిశ్రీవారి భక్తులకు సేవ చేసుకునే మహద్భాగ్యం కలగడం చాలా ఆనందంగా ఉందని టీటీడీ నూతన ఈవో ముద్దాడ రవిచంద్ర తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన శుక్రవారం ఉదయం టీటీడీ ఈవోగా బాధ్యతలు తీసుకున్నారు .తరువాత టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందుగా ఆయన క్షేత్ర సాంప్రదాయం పాటిస్తూ శ్రీ వరాహ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఈవోకు అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఆయనకు పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ బోర్డు, భక్తుల సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో భక్తులకు చక్కని సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అటు తరువాత ఆయన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో, తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

